# సాహిత్యపరమైన విశ్లేషణ

## (A Literary Analysis)

కొరింథీ పత్రికలను వివరణాత్మకముగా సమీపించుటలో మనం పొందిన సమాచారము యొక్క స్పష్టమైన దృష్టితో, గ్రహీతల ప్రత్యేక పరిస్థితిని గూర్చి పౌలు ఏమి చెప్పాడో మనం దానిని మరింత స్పష్టంగా విని అర్థం చేసుకోగలము. వివరణాత్మక శాస్త్రం (exegesis) "అప్పుడు మరియు అక్కడ" అనే దానికి సంబంధించినది. అయితే వివరాణాత్మకశాస్త్రం అనే పేరు క్రింద మనం చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణ చేద్దాము. అక్కడున్న ప్రత్యేక పరిస్థితికి అతడు చెప్పిన పరిష్కారాన్ని మనం విన్నదానిలో నుండి అనేక దైవిక సూత్రాలను నేర్చుకోగలము. అయినప్పటికీ, ప్రతీ వాక్యము యొక్క సారాంశాన్ని మనం తప్పక అర్థం చేసుకోవాలి. ఇప్పుడు మనం సాహిత్యపరమైన విశ్లేషణను గూర్చి మాట్లాడుచున్నాం. మనం ఇలాంటి ప్రశ్నలు అడుగుతాం; "ఈ లేఖన భాగంలో అతడేమి చెప్పాడో అది ఎందుకు చెప్పాడు?" అతడేమి చెప్పాడో దానిని గూర్చి మనం ఆలోచిస్తాం. ఆ తరువాత 1వ భాగంలో మనం తెలుసుకొన్న ఈ సూత్రము, కొరింథీ సంఘంలోని సమస్య(ల)ను పరిష్కరించ డానికి ఎలా పనిచేసిందో ఆలోచిస్తాం.

సంఘములోను మరియు ప్రపంచ దృక్పథములోను మనం స్వంతంగా ఎదుర్కొనే వాటిలో వచ్చే అదే విధమైన పరిస్థితులకు మనం ఈ సూత్రాలను అన్వయించగలము. మనం దైవిక సూత్రాలను **ఇప్పుడు మరియు ఇక్కడ** అను సందర్భానికి తెస్తాము -వ్యాఖ్యానశాస్త్రం (hermeneutics) అంటే ఇదే. ఈ విధంగా మనం దేవుని జ్ఞానాన్ని కనుగొంటాము (1 కొరింథీ. 1:20, 21). దేవుని జ్ఞానము యొక్క స్థాయిలో ఆలోచించి తెలుసుకోవటం అనేది మానవాళిలో లేదు; కాబట్టి, మనం మంచి సాహిత్యపరమైన విశ్లేషణను తప్పకుండా చేయాలి (1 కొరింథీ. 1:25).

మంచి వ్యాఖ్యానం కోసం మనం అన్వయించే మరొక రెండు సూత్రాలున్నాయి. ఒకటి, మనం పత్రికను చదువుచుండగా గ్రంథకర్త శైలిని వెంబడించాల్సిన అవసర మున్నది. పత్రికల ద్వారా మనం ముందుకు సాగుతుండగా ఇలా చేయడంలో మనం జాగ్రత్త కలిగియుందాము. మరొక సూత్రం ఏమిటంటే వారికేమి తెలుసో దానిని మనం తెలుసుకోవలసిన అవసరమున్నది. ఈ యౌవన సంఘానికి పౌలు దేవుని జ్ఞానాన్ని బోధిస్తూ కొరింథులో ఒకటిన్నర సంవత్సరం గడిపాడు. దేవుని రాజ్యంలోగల జీవితమును గూర్చి సిలువను ఆధారం చేసుకొని ఉన్న కృపలను గూర్చి అతడు వారికి చెప్పాడు (అపొ. కార్య. 18:11).

"ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (1 కొరింథీ. 6:11) అని అతడు చెప్పియుండగా "మొదటి ప్రాముఖ్యత" దేనిని గూర్చినదైయుండెను? దీనికి దేవుని జ్ఞానం అవసరం (1 కొరింథీ. 1:30). ఆయన జ్ఞానమందలి విశ్వాసము -సిలువ శక్తియైయున్నది (1 కొరింథీ. 1:17; 15:1-4). ఇది యేసు సిలువను ఆధారం చేసుకొని ఉన్న దేవుని కృప. ఇది దేవుని కుమారుని ప్రాయశ్చిత్తార్థ బలియందు మానవుని విశ్వాసమైయున్నది (2 కొరింథీ. 5:21). "ఇదే మొదట ప్రాముఖ్యత గలది" అని పౌలు చెప్పినందున **"అది మాత్రమే ప్రాముఖ్యతగలది"** అని దాని అర్థం కాదు. క్రైస్తవ్యానికి యేసు సిలువ ఒక గుర్తు అని నమ్మునట్లు కొంతమంది ప్రసంగీకులు ప్రజల్ని నడిపిస్తారు. సిలువ యందలి విశ్వాసము మనల్ని నరకం నుండి తప్పించి పరలోకానికి చేరుస్తుందని సాతాను మనల్ని నమ్మిస్తాడు. వాస్తవమేమిటంటే, సిలువ యందలి విశ్వాసము మనకు దేవునితోను అలాగే మనకు మనతోను సమాధానము నిస్తుంది, గనుక మనం స్వార్థాన్ని జయించి దేవుని మహిమలో పాలుపంచుకోగలము (2 కొరింథీ. 5:15; రోమా 5:1,2).

బాప్తిస్మమను ప్రక్రియ, క్రొత్త జన్మను సంపూర్తి చేయడానికి ముందు మనం తప్పకుండా తెలిసికుని విశ్వాసమునందు అంగీకరించాల్సిన ఇంకా అనేక ఇతర మూలకాలు క్రైస్తవ్యంలో ఉన్నాయి (1 కొరింథీ. 1:13-17). ఈ ఇతర ప్రాముఖ్య విషయా లన్నిటిని పౌలు కొరింథీ సంఘానికి బోధించాడు. అతడు వారికేమి చెప్పుచున్నాడో మనం పూర్తిగా తెలుసుకొనక ముందు వారికేమి తెలుసో లేక వారికేమి గుర్తు చేయబడినదో దానిని మనం తెలుసుకోవాల్సిన అవసరమున్నది. పౌలు ఊరకనే "దేవుని గొప్ప జ్ఞాన సిద్ధాంతములైన కొన్నిటిని ప్రస్తావించాడు ఎందుకంటే, అతడు వారికేమి బోధించాడో వారు దానిని గుర్తుచేసుకున్నారని అతడు తలంచాడు. వారికి తెలుసని పౌలు వేటిని తలంచాడో అవి మనకు తెలియకపోతే, వారికేమి తెలుసో మనం వాటిని తెలుసుకోవాల్సిన అవసరమున్నది.

పౌలు ఈ పత్రికలలో మానవుని యొక్క నాలుగు సామర్థ్యాలను గూర్చి తరచుగా తెలియపర్చాడు. అతడు మానవునిలో దేవుడుంచిన విడిభాగాలను బయల్పరిచాడు -మనస్సు, **హృదయము** మరియు **మనస్సాక్షి** ఇవన్నీ **క్షయమగు శరీరంలో** చుట్టబడి యున్నాయి. ఈ మూడు (మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి) మానవుని ఆత్మను రూపొందిస్తాయి-దేవుని యొద్ద నుండి వచ్చిన ఈ ఆత్మ తిరిగి మరలా దేవుని యొద్దకే వెళ్లును (హెబ్రీ. 12:9; ప్రసంగి 12:7). ఇది ప్రతి వ్యక్తి యొక్క "మంటి ఘటములలో ఉన్న ఐశ్వర్యము" (2 కొరింథీ. 4:7). అతడు ఈ సామర్థ్యాలను గూర్చి కొరింథీయులకు పూర్తిగా బోధించియుంటాడనేది స్పష్టం. అవి ఒక మానవుణ్ణి తయారు చేయుటకు ప్రత్యేకమైన తత్వాలు (entities). దేవుడు మనలో సృజించిన ఈ

సామర్థ్యాలతో ఆయన మాట్లాడును. ఈ పత్రికల సారాంశము, మనలను దేవుడెలా సృజించెను అనే సందర్భంలో తప్పక వ్యాఖ్యానించబడాలి. పౌలు ఒక అన్యుడైన వ్యక్తికి బోధింపకుండా ఉంటే అతడు లేక ఆమె తమ ఆత్మకు తమ ఆలోచనలు తెలుసని ఎలా ఊహించగలిగారు (1 కొరింథీ. 2:11)? 2వ భాగంలో ఒకటో పాఠం "జీవించు ప్రాణి" అని పేరుతో ఉంది (1 కొరింథీ. 15:45).